**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.05-11-2017.**

# రౌడీ మరియు సస్పెక్ట్ షీటర్లకు కౌన్సిలింగ్

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై ఆయా పోలీస్‌స్టేషన్ పరిధిల్లో రౌడీషీటర్లు మరియు సస్పెక్ట్ షీటర్లుకు కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహించడం జరిగింది. ఈ క్రమంలో విజయవాడ నగర పోలీస్ కమీషనర్ పరిధిలో అల్లర్లు, దోపిడీలు, హత్యలు, బెదిరింపులు, కిడ్నాప్, కొట్లాటలు తదితర వివిధ చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడి, సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించి నగరంలో వివిధ పోలీస్‌స్టేషన్‌లలో రౌడీషీటర్లు మరియు సస్పెక్ట్ షీటర్లుగా ఉన్న వారికి కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహించడం జరిగింది.

ఈ క్రమంలో ది.05.11.2017వ తేది కౌన్సిలింగ్ ప్రక్రియలో భాగంగా రౌడీషీటర్లు అదే విధంగా సస్పెక్ట్ షీటర్లపై నమోదైన కేసులు, నేర ప్రవృత్తి, ప్రస్తుత జీవిన విధానం గురించి పోలీస్ అధికారులు తెలుసుకోవడం జరిగింది.

వెస్ట్‌జోన్‌లొని భవానీపురం, ఇబ్రహీంపట్నం, టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లందు మొత్తం-166 మంది రౌడీషీటర్స్ మరియు సస్పెక్ట్ షీటర్స్‌కు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది.

అదేవిదంగా పటమట పోలీస్‌స్టేషన్-40, కృష్ణలంక పోలీస్‌స్టేషన్-32 మంది రౌడీషీటర్స్ మరియు సస్పెక్ట్ షీటర్స్‌కు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా వీరందరిని పాత నేర ప్రవృత్తిని విడనాడి సత్‌ప్రవర్తనతో మెలగాలని, రౌడీషీటర్లు అలాగే సస్పెక్ట్ షీటర్లపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి సమాచారం సేకరించడం జరిగిందని, సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేసి, ప్రజా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులను ఉపేక్షించకుండా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా హెచ్చరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వెస్ట్‌జోన్, సెంట్రల్‌జోన్ ఏ.సి.పిలు ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు మరియు సిబ్బంది పాల్గోన్నారు.

---xxx---